

నరసాపురంలో వంతెన రేవు ఫూట్

గోదావరి పుష్కరాలకు జిల్లాకు అవసరమైన పనులకు సంబంధించి రూ.2,310 కోట్లతో అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలను కలెక్టర్ నాగరాణి ప్రభుత్వానికి పంపారు. గతంలో అధికారులు రూ.2,850 కోట్ల భారీ అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించగా.. వీటిని కలెక్టర్ తిరస్కరించారు. అంచనాలు సవరించి ఇవ్వాలని కలెక్టర్ సూచన మేరకు వివిధ శాఖల అధికారులు మరోసారి కసరత్తు చేయడంతో అది రూ.540 కోట్లు తగ్గించారు. వీటిని పరిపాలనా అనుమతుల కోసం వాటిని కలెక్టర్ ప్రభుత్వానికి అందజేశారు.

రూ.2,310 కోట్లు ఇవ్వండి

- గోదావరి పుష్కరాలకు జిల్లా అధికారుల ప్రతిపాదనలు
- పరిపాలనా అనుమతుల కోసం అంచనాలు
- శాఖల వారీగా ప్రణాళికలు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

మహాకుంభ మేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించింది. మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేసింది. ఆ మేరకు జిల్లాలో రూ.2,310 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ నాగరాణి ప్రతిపాదనలు పంపారు. రహదారులు భవనాల శాఖ, జలవనరులు, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖల నుంచే అత్యధికంగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పుష్కర్ మాట్లు, ఇతర వసతులు కల్పించనున్నారు. గడచిన పుష్కరాల్లోనూ గోదావరి తీరంలో పుష్కర ఘాట్‌లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లాకు రవాణా వసతులు మెరుగ పర్యాయి. జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయి. పలితంగా పుష్కర స్నానాలకు అధిక సంఖ్యలో వస్తారని జిల్లా అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఏర్పాటు చేసిన హాల్ట్ పునరుద్ధరణ, కొత్త హాల్ట్ ఏర్పాటు, వాటికి అనుసంధానంగా రహదారుల అభివృద్ధి కోసం అంచనాలు రూపొందించారు.

జిల్లాలో అవసర మైన సీసీ, టీటీ రహదారులు ఏర్పాటు చేయనున్నారు.

81 ఆలయాల అభివృద్ధి

పుష్కరాల్లో భాగంగా జిల్లాలోని 81 దేవాలయాలను అభివృద్ధి చేయనున్నారు. దేవాలయాల సందర్శన కోసం రహదారులు పునర్నిర్మాణికి, పునరుద్ధరణకు ప్రతిపాదనలు రూపొందించారు. ఆర్టీసీ బస్టాండ్‌ల వద్ద వసతులను మెరుగు పరచనున్నారు. జిల్లా మీదుగా పుష్కర హాట్‌లకు వెళ్లేందుకు ప్రధాన రహ దారులు, వంతెనలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోన్నారు. జిల్లాలోని మౌలిక వసతులు కల్పించే అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి. పోలీస్, ఆర్టీసీ ఇతర శాఖల నుంచి తమకు అవసరమయ్యే నిధులను ప్రతి పాదిం చారు. పుష్కర ఘాట్‌ల వద్ద ఆటలు, చిన్నపిల్లలు చినోదానికి అవసరమైన ఏర్పాట్లను పర్యాటక శాఖ కల్పించనుంది. ఆ దిశగానే అంచనాలు రూపొందించారు. పుష్కరఘాట్‌ల వద్ద పారిశుధ్య నిర్వహణ, నదీ తీర మండలాల్లో చిమ్మత్తే సౌకర్యాసికి అంతరాయం లేకుండా నబ్‌స్టేషన్ల అభివృద్ధి, కొత్తవి ఏర్పాటు చేసే దిశగానూ అడుగులు వేస్తున్నారు. గోదావరి పుష్కరాల కోసం మౌలిక వసతులు, రహదారులు, భక్తులకు సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి వంటి పనులకు దాదాపు రూ.2,310 కోట్లు అవసరమని అంచనా వేశారు. పరిపాలన అనుమతి కోసం ప్రతిపాదనలు పంపారు.

ప్రతిపాదనలు పంపిన శాఖ	పనులు	నిధులు (రూ. కోట్లలో)
జలవనరుల శాఖ	హాట్‌లు, రహదారులు	681.24
పంచాయతీరాజ్	రహదారులు, నివాస వసతులు	580.54
ఆర్‌అండ్‌బీ	రహదారులు, వంతెనలు	399.60
మున్సిపల్ శాఖ	రహదారులు, సుందరీకరణ, మంచినీరు	522.75
విద్యుత్	లైన్‌ల బలోపేతం, ట్రాన్స్‌ఫార్మర్లు	62.26
వైద్య ఆరోగ్య	యాత్రికులకు వైద్యం, మందులు	18.69
దేవదాయ	ఆలయాల అభివృద్ధి	11.34
పర్యాటకం	వసతులు, వినోదం	10.34
పోలీస్	ట్రాఫిక్ నియంత్రణ	6.95
గ్రామీణ నీటిపారుదల	మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు	6.53
వివత్తుల నివారణ	నీళ్ళుంది, అగ్ని నివారణ పరికరాలు	5.38
మత్స్యశాఖ	ఈతగాళ్లు, బోట్లు, సౌకర్యాలు	5.07
ఆర్టీసీ	కాంప్లెక్స్‌ల వద్ద సౌకర్యాలు	3.80

మహనీయుడు పూలే

కలెక్టరేట్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ నాగరాణి

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐదుగు బలహీన వర్గాల విద్యా అవకాశాలకు పునాది వేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. - 8లో..

జిన్నూరు హైస్కూల్‌లో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి రామానాయుడు

తల్లిదండ్రులకు ఆర్థికంగా వెసులుబాటు

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల

పోడూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):పేద విద్యార్థులు దూరప్రాంతంలోని హైస్కూల్‌కి నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుంటారు. సైకిళ్లు కొనాలంటే తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం.. అందుకనే వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించే దిశగా సీఎస్ఆర్ నిధులతో సైకిళ్ల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిన్నూరు జడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 142 మందికి శనివారం చెట్టినాడ్ సిమెంట్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా సైకిళ్లను అందజేశారు. సంస్థ ఎండీ ముత్తయ్య సేవలను కొనియాడారు.ప్రతినిధులు రామలింగరాజు, సాంబ శివరావులను మంత్రి సన్మానించారు.

గోపుర నిర్మాణంలో భాగస్వాములు కావాలి

త్రిదండి చినజీయర్ స్వామి

నరసాపురం ఎంబర్‌మన్నార్ ఆలయ రాజగోపురం పనులకు శంకుస్థాపన

రాజగోపురం పనులకు భూమి పూజ చేస్తున్న చిన జీయర్ స్వామి

నరసాపురం/పాలకొల్లు అర్బన్ ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): నరసాపురంలో అతిశేష ఎంబర్‌మన్నార్ ఆలయ రాజ గోపురం పునర్ నిర్మాణ పనులకు త్రిదండి చిన జీయర్ స్వామి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం భక్తులు ఉద్దేశించి మాట్లాడుతూ 'లోక కల్యాణార్థం గోపుర నిర్మాణం ఎంతో పవిత్రమైనది.ఈ నిర్మాణంలో ప్రతిభక్తుడు భాగస్వాములు కావాలి. అందరూ కలిసి మెలిసి సుఖ శాంతులతో ఉండాలన్నదే రామానుజ ఆశయం. ధర్మాన్ని కాపాడటంలో రామాను జాచార్యుల అనుగ్రహం మెన్నంతే ఉంటుంది. భారత భూమి ఎంతో గొప్పది. అన్ని దేశాల వారికి అతిథ్యమిచ్చి గౌరవించిన మనత ఈ నేలకే దక్కింది' అని అన్నారు. దాత శ్రీని వాసాచార్యుల్ని అభినందించారు. స్వామిజీకి పాలకభక్తులు ఘనస్వాగతం పలికారు. 2027లో జరిగే పుష్కరాలకు నరసాపురం విశ్వేయాలని స్వామిజీని విప్ నాయకర్, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవనాయుడు కోరారు.ఆలయ ట్రస్ట్ పక్షాన కృష్ణారావు, వెంకటాచార్యులు, వేద పండితులు రామ్మోహన్ పాల్గొన్నారు. పాలకొల్లు కెనాల్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామికి పూజలు చేశారు.

హారతి అందుకుంటున్న ఎమ్మెల్యే అంజిబాబు

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

భీమవరం టౌన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం 15వ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలను రాష్ట్ర వక్ఫ్ బోర్డు కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శనివారం ఉదయం ప్రారంభించారు. మందిర అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో కడలి వెంకటేశ్వరరావు, హైమావతి దంపతులచే ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామి వార్లను పెండ్లి కుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తెగా చేశారు. సాయంత్రం అంకురార్పణ నిర్వహించారు. 12న కల్యాణం, 13న గరుడోత్సవం,15న రథోత్సవం, 16న ఊంజల సేవ, 18న అన్న సమారాధన నిర్వహిస్తారు. ఎంటి కార్యదర్శి బాల, రామారావు, జానపాటి మధు, పెన్నాడ శ్రీను, మల్లేశ్వర రావు, కడలి పణి పాల్గొన్నారు.

ఆకివీడులో రెండు ఫ్లైఓవర్లు

7



ఒక అండర్ పాస్ నిర్మాణానికి మూడు చోట్ల అభికారుల సర్వే

మబ్బుల వాతావరణంలో ఆక్వా చెరువులో ఏరియేటర్లు తిరుగుతున్న దృశ్యం

ఆకాశంలో మబ్బులు.. రైతుల గుండెల్లో రైళ్లు

వాతావరణంలో మార్పులతో ఆక్వాకు గండం

ఆకివీడు రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి) ఆకాశంలో మబ్బులు.. ఎండ తీవ్రత. ఉక్కబోత. వాతావరణంలో వచ్చిన మార్పులతో ఆక్వా రైతుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. సాధారణంగా వేసవి కాలం ఆక్వా రంగానికి అనువైన కాలం. అటువంటిది యాదృం భయం, వ్యాధులు ప్రభావం, ధరలు తగ్గిపోవడంతో సాగు గణనీయంగా తగ్గిపోయింది. పైగా వైరస్ ప్రభావం తీవ్రంగా ఉంది. యాదృం కారణంగా ఎగుమతులు ఆగిపోయి ధరలు తగ్గిపోతాయనే భయంతో రైతులే చాలా మంది రైతులు సాగును మధ్యలోనే నిలిపివేసి విక్రయించారు. ప్రస్తుతం జరుగుతున్న సాగు దినచిన గండం నూరేళ్ల ఆయుష్మగా మారింది. రొయ్యలు ఎక్కువగా సీలింగ్‌కి ఆక్టివిజన్‌పై ఆధారపడి ఉంటాయి. వాతావరణంలో వచ్చిన మార్పులతో సీలింగ్ ఆక్టివిజన్ శాతం తగ్గిపోయి రొయ్యలకు ప్రమాదం ఏర్పడుతుంది. దీంతో అవి నీటిపై ఈదుకూ చివరకు నీటి అడుగు భాగానికి చేరుకుని చనిపోతాయి. వారం రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కొద్దిసేపటికి మబ్బులు వస్తున్నాయి, మరికొద్దిసేపటికి మబ్బులు మాయమై ఎండ కాస్తున్నది. దీంతో ఉక్కబోత పెరిగిపోయి డీజే సమస్య తలెత్తి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమయంలోనే వైరస్‌లు విజృంభిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. చెరువులో ఏరియేటర్లు ఎక్కువగా రిపాలైన, ఆక్టివిజన్ సప్లిమెంట్‌లు అందజేయాలని సూచనలు ఇస్తున్నారు. మేత ఇచ్చే సమయంలో ఏరియేటర్లు తక్కువ సమయం మాత్రమే నిలపాలని తెలియజేస్తున్నారు.

అడ్మిషన్ల వేట..!

ముమ్మరంగా ఇంటర్ ముందస్తు ప్రవేశాలు

తల్లిదండ్రులకు కళాశాలల నుంచి ఫోన్‌లు

ఇళ్లకు వచ్చేస్తున్న సిబ్బంది, టీచర్లు

ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల దందా

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మీ అబ్బాయి పది పరీక్షలు రాశాడు కదా.. తర్వాత ఏం చదివిస్తున్నారు. ఇంటర్ ఎక్కడ జాయిన్ చేయాలను కుంటున్నారు..? మా కాలేజీలో జాయిన్ చేయండంటూ నాకైతే రోజూ తెగ ఫోన్‌లు వచ్చేస్తున్నాయి.. ఏం చేయాలో అర్థం కావడం లేదు... అంటూ తన గోడు చెప్పుకున్నాడు సుబ్బారావు. మాది అదే పరిస్థితి. ఫోన్‌లు వస్తే ఎత్తలేక చిరాకొస్తోంది. మొన్నైతే ఏకంగా పది మంది ఇంటికొచ్చి ఇబ్బంది పెట్టేశారు.. అంటూ వెంకట్ తన కథ చెప్పాడు. ఇవుడు ఎక్కడ ఇదరు పదో తరగతి పిల్లలున్న తల్లిదండ్రులు కలిసినా ఇదే టాపిక్ నడుస్తోంది.

తల్లిదండ్రులపై ఒత్తిళ్లు

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులను తమ కళాశాలల్లో చేర్చుకునేందుకు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలు అడ్మిషన్ల వేట ప్రారంభించాయి. జిల్లాలో ఇటీవల పదోతరగతి పరీక్షలను 23 వేల మంది పరీక్షలు రాశారు. ఈ నెల చివరి వారంలో పరీక్షల ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఫలితాలు రాకుండానే దాదాపు అన్ని కార్పొరేట్ కళాశాలలకు చెందిన ఏజెన్సీలు విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తున్నారు. మీ పిల్లల్ని మా కళాశాలలో చేర్చించండి.. మీ పిల్లల భవిష్యత్‌కు మాది గ్యారెంటీ అంటూ తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు. వెంటనే అడ్మిషన్ తీసుకుంటే ఫీజు రాయితీ ఇస్తామని ప్రలోభాలకు గురిచేస్తున్నారు.తాడేపల్లిగూడెం పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఇంటర్‌లో క్లాసులు వెనుకబడిపోతాడని భయపెట్టి మరీ అడ్మిషన్‌లు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కళాశాల ఏజీర్వోలకు బ్రాంచెట్లు

పిల్లలు చదువులో వెనకబడిపోతారనే భయం నగుట తల్లిదండ్రుల్లో ఉంటుంది. దీనినే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు క్యాష్ చేసుకుంటున్నాయి. ఫోన్‌లు చేసి మీ పక్కింటి అబ్బాయి, మీ ఊరుకు చెందిన విద్యార్థి మా కాలేజీలో చేరాడని, క్లాసులు వెనకబడితే ఇబ్బందని.. తర్వాత ఇక మీ ఇష్టం అంటూ హెచ్చరిస్తున్నారు. మరికొన్ని కళాశాలల నుంచి స్టాఫ్ కార్లలో ఒక్కసారిగా ఇళ్ల వద్దకు వచ్చి పిల్లలను ఇలానే వదిలేస్తే భవిష్యత్ కష్ట మంటూ మహిళలను భయపెడుతున్నారు. కళాశాలలు జనవరి నుంచే పీఆర్‌టీలను నియమించుకుని వారి ద్వారా పిల్లల చేరికపై ప్రయత్నాలు చేస్తున్నారు. రోజుకు ఎంత మందిని కలవాలి.? ఎంతమందిని చేర్చాలనే దానిపై క్లాసులు పెట్టి మరీ అడ్మిషన్‌ల వేటకు నగ్నదుర చేస్తున్నారు. ప్రస్తుత జిల్లావ్యాప్తంగా ఈ అడ్మిషన్‌ల దందా తారస్థాయికి చేరింది.

ఉలిక్కిపడిన ఉత్తరపాలెం..



పందేలు జరిగిన ప్రాంతం

7

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి.. 47 మంది అరెస్టు.. భారీగా వాహనాల స్వాధీనం

చోరీ కేసులో అంతర్ జిల్లా నేరస్థుడు అరెస్టు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కోడ్ : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)కు 9(1) నింబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాఆస్తిని ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నింబంధనలు దిగువ తెలుపబడినవి.

1 బుజ్జగ్రహీత(లు): శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.17-5-29, నరసరావిపేట్ వారి వీధి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.7-7-24/7, శ్రీ సాయి నిలయం, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.సి-1, కుమదవల్లి రోడ్డు, నరసయ్య ఆగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, ప్రొప్రయిటర్ : నవనీ పుత్ర ప్లాస్టిక్స్, డి.నెం. 17-3-3, గన్నాబత్తుల వారి వీధి, సోనోబాజన్ పోరూమ్ ఎదురుగా, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201. డిమాండ్ నోటీసు తేదీ: 03-05-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేదీ. 02.05.2024 నాటికి రూ.25,77,648/- + తేదీ. 03.05.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ప్రస్తుత బకాయి మొత్తం: తేదీ. 04-04-2026 నాటికి రూ. 32,85,458.47 పై + తేదీ. 05.04.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, గణపూడి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టరు కాబడిన తేదీ.04.03.2020 నాటి రిజిస్టరు సేల్ డీడ్ నెం.1127/2020 ప్రకారం శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆస్తి షెడ్యూల: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గణపూడి ఎన్.ఆర్.ఓ, భీమవరం మున్సిపల్ పరిధిలో, గణపూడి గ్రామం వద్ద డి.నెం.7-7-24/7, ఆర్.ఎస్.నెం.301/1 లోని ఎ.3.27 సెంట్లు మొత్తంలో ఎ.1.73 సెంట్లులో దక్షిణం వైపున ఎ.0-86.1/2 చెఁగులు మొత్తంలో ఎ.0-13.6/10 సెంట్లు మొత్తంలో 0-06.1/2 సెంట్లు లేదా 314.60 చఁగులలోని 40 చఁగులు లేదా 33.44 ఎమీటర్ల అభిభాజ్యపు మరియు అనుర్వేర్పరుగా వాటా దిస్తీర్ణంతో గల ఆస్తి అన్ని ఈజుమెంటరీ హక్కులతో కలుదు. హద్దులు: తూర్పు : అల్లూరి సత్యనారాయణ రాజు గారి స్థలం, దక్షిణం : కె.వి. సత్యనారాయణ రాజు గారి గోడ, పడమర: 33 అఁల వెడల్పు గల రే అవుట్ రోడ్డు, ఉత్తరం : ఎలిశెట్టి జానకి రామారావు గారి గోడ.
ఫ్లాట్ షెడ్యూల: "శ్రీ సాయి నిలయం" అను పేరు గల బహుళ అంతస్తుల గ్రూప్ హౌస్ లోని రెండవ అంతస్తు నందు 1150 చఁఅఁఅలు (కామన్ ఏరియా, కార్ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఎమెనిటీస్‌తో సహా) ప్లింత్ ఏరియాతో గల రెండు బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.సి-1. హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ మరియు మెట్లు, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై (రోడ్డు), ఉత్తరం : ఓపెన్ టు స్కై
రిజర్వు ధర : రూ.21,25,000/- ధరావతు : రూ.2,12,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 బుజ్జగ్రహీత(లు): శ్రీ వరదా అప్పారావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.2-35, ధృవస్తంభాలా వీధి, పాలెం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. వేరొక చిరునామా: శ్రీ వరదా అప్పారావు, తండ్రి: శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.3-40, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, శ్రీనివి ఫ్లాట్, ధృవస్తంభాలా వీధి, పాలెం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. డిమాండ్ నోటీసు తేదీ:25-10-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేదీ.24-10-2023 నాటికి రూ.21,91,040/- + తేదీ.25.10.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేదీ. 04-04-2026 నాటికి రూ. 30,50,820.33 పై + తేదీ. 05.04.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
తేదీ.27.05.2022న తణుకు ఎస్ఆర్ఓ, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిస్టరు కాబడిన సేల్ డీడ్ నెం.4032/2022 ప్రకారం శ్రీ వరదా అప్పనరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: ఎ-షెడ్యూల ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలెం గ్రామ పంచాయితీ పరిధిలో, పాలెం గ్రామ ఆర్.ఎస్.నెం.42/ఎ, భీమవీడుబడిన డి.నెం.3-40 లోని 330 చఁగులు మొత్తంలో 33 చఁగుల అభిభాజ్యపు వాటా దిస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: తూర్పు: వెలిచేటి శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తులు - 43.03 అలు, దక్షిణం: మాసీపల్లి వరలక్ష్మి గారి ఆస్తి - 69.03 అలు, పడమర : పంచాయితీ రోడ్డు - 42.09 అలు, ఉత్తరం : జాయింట్ లేన్ - 69.03 అలు., బి-షెడ్యూలు ఆస్తి: "శ్రీనిధి ఫ్లాట్" అను పేరుతో నిర్మించిన అపార్టుమెంట్ 2వ అంతస్తు నందు 1083 చఁఅలు దిస్తీర్ణంతో, కామన్ ఏరియా, కార్ & సూపర్ పార్కింగ్‌తో సహా గల రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ నెం.201. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, మెట్లు, కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై
రిజర్వు ధర : రూ.20,00,000/- ధరావతు : రూ.2,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-04-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: తేదీ:13-04-2026 నుండి 28-04-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పొందుపరచిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఆడియంట్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & బోల్డ్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు పర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టరహిత/నాన్ సెటిలుడ్ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలసిన.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క పెజిస్ట్రేట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
తేదీ:04-04-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా